దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

మంగళవారం , 16 - 12 -2025

## సుదిమల్ల గ్రామపంచాయతీలో కాంగ్రెస్ వర్సెస్ బి ఆర్ ఎస్ మధ్య నువ్వా, నేనా అనే పోటీ





**తొలి సమయం, ఇల్లందు డిసెంబర్, 15**

ఇల్లందు మండలం, నియోజకవర్గంలో గల సుదిమల్ల గ్రామ పంచాయతీ మూడో విడత ఎన్నికల్లో కోలాహలం మొదలైంది, ఈ పంచాయతీ లో 5 గురు అభ్య ర్థులు సర్పంచిగా బరిలో ఉన్నారు. ఐదుగురు అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీని, కాంగ్రెస్ మరియు బి ఆర్ఎస్ అభ్యర్థుల మధ్యనే పోటీ అధికంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ సర్పంచ్ చీమల పద్మ, బి ఆర్ఎస్ పార్టీ నుండి కుంజ సుగుణయ్య ఉన్నారు, మళ్లీ మాజీ సర్పంచ్ కు అవకాశం ఇస్తారా, లేదా క్రొత్త మార్పుగా కుంజ సుగుణయ్యకు సర్పంచ్ గా పట్టం కడతారా.. వేచి చూడాల్సిందే.

## వెంకటాపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

### కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి సుర గౌని భారతి ఎలా గౌడ్





**తొలి సమయం శ్రీరంగాపూర్ డిసెంబర్ 15**

వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలంలోని వెంకటాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీమతి సూరగౌని భారతి బాలు గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపుతానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి సుర గౌని భారతి ఎల్లా గౌడ్ ఓటర్లను అభ్యర్థించారు సోమవారం గ్రామంలో వార్డు అభ్యర్థులతో కలిసి ఇంటింటి ప్రచారంలో నిర్వహించారు తాను గ్రామ సర్పంచ్ గా గెలిస్తే ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు గ్రామంలోని ప్రధాన సమస్యలపై గ్రామ పెద్దల సలహాలు సూచనలు పాటిస్తూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు.

## గ్రామ అభివృద్ధికి పట్టం కట్టండి



### గెలిచిన సర్పంచులతో, రాం రెడ్డి గోపాల్ రెడ్డి, మల్లి బాబు యాదవ్

**తొలి సమయం, కామేపల్లి,డిసెంబర్,15.**

ప్రజలు నమ్మకంతో విశ్వాసంతో గెలిపించిన సర్పంచులు గతం కంటే మెరుగ్గా గ్రామాలను అభివృద్ధి చేయాలని, దాని కొరకు పూర్తిగా నిధులు సమీకరించడానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దలు, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్ సహకారంతో నేను, నాతో పాటు ఇంకా నాయకులు పూర్తిగా సహకరించగలరని, జిల్లా కాంగ్రెస్ నాయకులు కామేపల్లి మాజీ జెడ్పిటిసి మల్లి బాబు యాదవ్ హామీ ఇచ్చారు.

రెండో విడత పోలింగ్ దశలో కొమ్మినేపల్లి, రిక్కి తండా గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో విజయభేరి మ్రోగించిన క్రమంలో రిక్కి తండా ఉపసర్పంచ్ కు పోటీ పెరగడం వలన సోమవారం నాడు మల్లి బాబు యాదవ్ సమక్షంలో పరిమి శెట్టి సాంబయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ కొమ్మినేపల్లి, రిక్కీ తండా గ్రామ పంచాయతీల సర్పంచ్ ధరావత్ అనురాధ, గుగులోతు రమాదేవి, మరియు ఉప సర్పంచ్ లు మేకల మల్లికార్జునరావు, పరిమిశెట్టి సాంబయ్యలను, వార్డు మెంబర్ల కు శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ అంటే గ్రామానికి మొదటి పౌరుడు మాత్రమే కాకుండా గ్రామానికి సంబంధించి అభివృద్ధితోపాటు సంక్షేమ కార్యక్రమాలను చూసుకోవాల్సిన బాధ్యత ఉందని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రాజకీయాలు వర్గాలకతీతంగా అందరినీ కలుపుకొని పోవాలని, వర్గాలు కేవలం ఎన్నికలకు ముందు మాత్రమే ఉండాలని మల్లి బాబు యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, గుగులోతు రవి మద్దినేని రమేష్ బాబు,మరియు తదితరులు పాల్గొన్నారు.